# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,

నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా

పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన

యువతి యువకులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 167 శనివారం 20 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5


### ఈ జిల్లాలకు

# రెడ్ అలర్ట్

## కమ్ముకొస్తున్న మబ్బులు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలుగు రాష్ట్రాలను వరుణ దేవుడు వణికిస్తున్నాడు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్న వేళ ఐఎండీ పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇవాళ 4 జిల్లాల్లో, శనివారం ఆరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జులై 19న ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు, కుమురంభీం ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ పరిసర జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్ కుమురంభీం, నిర్మల్, కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీగా, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయంది. కొన్ని ప్రాంతాల్లో 20

2 లో

# రేవంత్ కీలక నిర్ణయం

## త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగుపర్చడానికి త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు నాణ్యమైన విద్య బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వ కట్టుబడి ఉందని సీఎంస్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతంపై చర్చించేందుకు విద్యావేత్తలతో సచివాలయంలో రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు సాయంత్రం భేటీ అయిన సంగతి తెలిసిందే. విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం, టెట్ నిర్వహణ, ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహించాలని నిర్ణయించడం, పాఠశాలలు తెరిచిన రోజే పిల్లలందరికీ యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందజేత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టిన విధానాన్ని రేవంత్ తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థ బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, విద్యావేత్తలు ఇచ్చే మంచి సూచనలు స్వీకరిస్తామని తెలియజేశారు.

**ఏమేం చర్చించారు..?**

భేటీలో పాల్గొన్న ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, పి.ఎల్.విశ్వేశ్వరరావు, శాంతా సిన్హా, ఆల్డాస్ జానయ్య, పద్మజా షా, లక్ష్మీనారాయణ, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి విద్యా వ్యవస్థ బలోపేతానికి పలు సూచనలు చేయడంతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను రేవంత్ రెడ్డికి వివరించారు. అంగన్‌వాడీల్లో కార్యకర్తలకు బోధించే నైపుణ్యం ఉండడం లేదని, సరైన వసతులు లేవని ప్రొఫెసర్లు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వాటిని ప్రీ స్కూల్స్‌గా మార్చి వాలంటీర్లను తీసుకొని వారికి శిక్షణ ఇచ్చి పూర్వ ప్రాథమిక విద్యకు అవసరమైన శిక్షణ ఇచ్చేలా తీర్చిదిద్దాలనే యోచన చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. మూడో తరగతి వరకు ప్రీస్కూల్‌లో బోధన అందేలా చూసి, నాలుగు నుంచి 12వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆయా స్కూళ్లకు వెళ్లేందుకు విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం యోచన తమకు ఉందన్నారు. పదేళ్లుగా యూనివర్సిటీల్లో బోధన సిబ్బంది నియామకం జరగలేదని, వీసీలు లేరని ప్రొఫెసర్లు రేవంత్ దృష్టికి తీసుకెళ్లారు.

**సబ్ కమిటీ..!**

వీసీల నియామకానికి ఇప్పటికే సెర్చ్ కమిటీలు వేశామని, త్వరలోనే వీసీల నియామకం పూర్తవుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. యూనివర్సిటీలకు డెవలప్‌మెంట్ గ్రాంట్స్

2 లో

### మాట నిలబెట్టుకునే

# కల్చర్ మాది

## - మాజీ పీసీసీ వి.హనుమంతరావు



సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్, బీజేపీ నేతలు రుణమాఫీపై అసత్య ప్రచారాలు చేసున్నారంటూ మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చినప్పుడే ఆ పార్టీ పని ఖతమైందని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు కోసం ప్రాజెక్టులు కట్టి, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఆ ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నేలలోకి కూరుకుపోతున్నాయని, వాటి పరిస్థితి

2 లో

# బండి సంజయ్ రాజీనామా చేయ్

## మంత్రి పొన్నం సవాల్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. రైతులకు రుణమాఫీ 70 శాతం మందికి వర్తించడం లేదని బండి సంజయ్ అన్నారని.. అది నిరూపించకపోతే తన పదవీకి రాజీనామా చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. బండి సంజయ్ రైతులకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తుంటే భరించలేకపోతున్నారా...? అని నిలదీశారు. రైతులకు నల్ల చట్టాలను తెచ్చి అణిచివేసే ప్రయత్నం చేసింది బీజేపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.

**బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ ఏది..?**

శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. రైతులకు ఇంతపెద్ద రుణమాఫీ జరుగుతుంటే ప్రశంసించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ధ్వజమెత్తారు. దేశంలోనే ఒక రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రుణమాఫీ అమలు చేశారా అని ప్రశ్నించారు. భారీ వర్షాలకు పంట నష్టపోయిన గుజరాత్ రైతులకు వందల కోట్లు కేటాయించిన మీ

2 లో



### అలుగు వాగులో

# కొట్టుకుపోయిన బొలెరో ట్రాలీ వాహనం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : కాటారం మండలంలోని గంగపురి-మల్లారం గ్రామాల మధ్య అలుగు వాగులో రాత్రి బొలెరో ట్రాలీ వాహనం కొట్టుకుపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ట్రాలీ డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు చేర్చారు. అయితే బొలెరో వాహనంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.కాగా నిన్న మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు గ్రామాల్లో జనజీవనం అస్తవస్తంగా మారింది. కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హార్, పలిమెల మండలాల్లోని లో లెవెల్ వంతెనలు, వాగులు, వంకలు ఉ

2 లో

# ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే ఆ పని చేయండి

## డీజీపీ కీలక సూచన

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు జులై 19: పోలీసు సిబ్బంది పేరుతో ఫేక్ కాల్స్ చేసి సామాన్య ప్రజల నుంచి డబ్బులు గుంజుతున్న మోసగాళ్ల విషయంలో అలర్ట్‌గా ఉండాలని తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డాక్టర్ జితేందర్ రాష్ట్ర ప్రజలకు సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆయన.. ఉదాహరణగా ఒక వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో మోసగాళు పోలీస్ అధికారి ఫోటోను డీపీగా పెట్టుకుని బాధితులకు కాల్ చేశారు. సైబర్ నేరగాడు బాధితులకు కాల్ చేసి.. 'మీ కొడుకు తతన స్నేహితులతో

2 లో




# కేసీఆర్ సర్కార్‌లో ఆర్ధిక విధ్వంసం జరిగింది

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : కేసీఆర్ సర్కార్‌లో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. జాతీయ పార్టీ పేరుతో రాష్ట్రాలతో గొడవలు పెట్టుకుందని విమర్శించారు. కేంద్రం నుంచి సరైన నిధులు తేలేక పోయారని మండిపడ్డారు. వాస్తవాలను బీఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని ఫైర్ అయ్యారు. శుక్రవారం కరీంనగర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో

# సంపాదకీయం

## జగన్‌ను ముంచిన వారే.. మచ్చికవుతున్నారా? వైసీపీలో రచ్చ..!

ఎన్నికలకు ముందు వైసీపీకి కొందరు ఇచ్చిన సలహాలే.. ఆ పార్టీని అంతం చేశాయని వైసీపీ నాయకులు బాహాటంగానే విమర్శించారు. 151 స్థానాలు న్న వైసీపీ 11 స్థానాలకు పడిపోయింది. ఇది ఘోర పరాజయం. అందరూ చెప్పే మాట ఇదే. అయితే.. ఆ ఓటమి తర్వాతైనా.. వైసీపీలో మార్పు కనిపించిందా? అంటే.. కనిపించడం లేదు. ఎవరైతే.. అప్పట్లో సలహాదారులుగా అధికారికంగా వ్యవహరించారో.. ఇప్పుడు కూడా వారే.. అనధికారికంగా.. పార్టీ నాయకులుగా సలహాలు ఇస్తున్నారు. దీంతో ఇలాంటివారిని తక్షణం పక్కన పెట్టాలని పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం పార్టీని గాడిలో పెట్టాలి. ముఖ్యంగా.. ప్రజలను కలుసుకోవాలి. ఈ రెండు విషయాలు కూడా.. వైసీపీకి అత్యంత కీలకం. దీనిలో ఎలాంటి సందేహం లేదు. ఈ దిశగానే జగన్ అడుగులు వేస్తారని అందరూ అనుకున్నారు. కానీ, ఈ విషయంలో కొందరు సలహాదారులు రంగ ప్రవేశం చేశారు. అరెరె.. ఇప్పుడే ప్రజలను కలుసుకోవద్దని ఓ కీలక సలహాదారు సలహా ఇచ్చారట. అంతే.. అప్పటి వరకు ప్రజలను కలుసుకునేందుకు రెడీ అయిన మాజీ సీఎం జగన్ వెంటనే ఆ కార్యక్ర మాన్ని రద్దు చేసుకున్నారు. ఇది ఎవరో చెప్పిన మాట కాదు. జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే నాయకులు కొందరు చేసిన వ్యాఖ్య. ఇక, పార్టీ కార్యకర్తలను కలుసుకునేందుకు జగన్ రెడీ అయ్యారు. కార్యకర్తలతో జిల్లాల వారీగా సమావేశం అవ్వాలని కూడా నిర్ణయించుకున్నారు. దీనికి కూడా మరో సలహాదారు గండి కొట్టారు. ఇప్పుడే కాదని చెప్పేశారట. దీంతో ఆ కార్యక్రమం కూడా వాయిదా పడిపోయింది. ఇక, ప్రభుత్వ పరంగా చూస్తే.. ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కదనితెలిసి కూడా.. లేఖ రాసిన విషయం తెలిసిందే. స్పీకర్ అయ్యన్నకు జగన్ సుదీర్ఘ లేఖ రాశారు. ఇలా రాయమని చెప్పింది కూడా ఓ సలహాదారేనట. కానీ, ఈ లేఖ రాసిన తర్వాత.. జగన్ మరింత బద్నాం అయ్యారు. అదేసమయంలో స్పీకర్ స్థానంలో అయ్యన్నను కూర్చోబెట్టే విషయంలోనూ మీరు వద్దని ఓ సలహాదారు కీలక సలహా ఊదాడట. దీంతో జగన్ ఆ కార్యక్రమానికి దూరమయ్యారు. పోనీ వేరే వారిని కూడా పంపించలేదు. దీంతో అప్పుడు కూడా బద్నాం అయ్యారు. మొత్తానికి జగన్‌ను నిండా ముంచిన వారే.. ఇప్పుడు కూడా ఆయనకు సలహాలు ఇస్తూ.. మరింత బద్నాం అయ్యేలా వ్యవహరిస్తున్నారని అంటున్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మక్తల్ సిఐ. చంద్ర శేఖర్

**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా మక్తల్ సర్కిల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు అని సిఐ చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సిఐ చంద్ర శేఖర్ మాట్లాడుతూ,ప్రజలు మక్తల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుంది అని, ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని అన్నారు.ముఖ్యంగా కృష్ణ నది పరివాహక ప్రాంత ప్రజలు చేపల వేటకు వెళ్ళరాదని, పుట్టిల ద్వారా ప్రయాణం చేయరాదని, నదిలోకి సెల్ఫీ ఫోటోలకు, ఈత కొట్టడానికి వెళ్ళరాదని తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలని సిఐ తెలిపారు.ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదాని అన్నారు.మక్తల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే ఆ పని చేయండి

ప్రభుత్వం తెలంగాణ రైతుల పంటలు నామా రూపాలు లేకుండా కొట్టుకుపోతే కనీసం ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా....? అని ప్రశ్నించారు.

**బండి సంజయ్ తీరు విడ్డూరంగా ఉంది**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేసిందని అందులో భాగంగా నిన్నటి వరకు లక్ష రూపాయల్లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. త్వరలోనే లక్షా 50 వేల వరకు , ఆగస్టు లోపు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.. కానీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడిన తీరు విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతులకు రేవంత్ ప్రభుత్వం మొత్తం భారతదేశ చరిత్రలోనే 2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తుంటుంటే దానిని భరించలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

**నల్ల చట్టాలు తెచ్చి రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారు..**

గతంలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి రైతులకు ఆత్మహత్యలకు కారణమైన ప్రధాని మోదీ ఈరోజు రైతులకు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుంటుంటే సమర్థించాల్సింది పోయి.. సమర్థించకపోగా .. విమర్శిస్తున్నారంటే అది సంజయ్ కుహనా బుద్ధి అని అర్థం అవుతుందని అన్నారు. తొలుత కేంద్రం నుంచి రాష్ట్రానికి సంజయ్ ఏం తెస్తారో చెప్పాలని రైతులకు ఏం తెస్తారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని అడిగారు. రైతులకు నల్ల చట్టాలను తెచ్చి అణిచివేసే ప్రయత్నం చేసిన మోదీ ప్రభుత్వానికి రైతుల గురించి మాట్లాడే హక్కు ఉందా అని ప్రశ్నించారు.. గుజరాత్‌లో భారీ వర్షాలు కురిస్తే రూ.100ల కోట్లు కేటాయించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రైతాంగం భారీ వర్షాలకు పంట నామ రూపలేకుండా పోతే పంట నష్ట పరిహారం ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా అని ప్రశ్నించారు.

**రైతులకు క్షమాపణలు చెప్పాలి..**

తక్షణమే బండి సంజయ్ రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 2019 బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో 60 ఏళ్లు దాటిన రైతులకు పెన్షన్ ఇస్తామని ప్రకటించారని ఎంతమందికి ఇచ్చారని నిలదీశారు. రైతుల మీద ఫసల్ బీమా. భారాన్ని పెంచారని మండిపడ్డారు. ఎరువుల సబ్సిడీలో రూ. 75 వేల కోట్లు కోత పెట్టారని, కాంప్లెక్స్ ఎరువుల ధరలను రెట్టింపు చేశారని, అగ్రికల్చర్ సెస్ పేరుతో పంట ఖర్చులు పెంచారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ వ్యవహార శైలి చూస్తుంటే గురివింద గింజ నలుపెరుగదు అనే సామెతను గుర్తు చేస్తుందని విమర్శించారు. రైతులకు జరుగుతున్న కార్యక్రమాన్ని ప్రశంసించే ప్రయత్నం చేయాలని.. అంతే తప్ప రైతులకు సంబంధించిన ఈ మంచి కార్యక్రమాన్ని విమర్శించే ప్రయత్నం చేయవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# అలుగు వాగులో కొట్టుకుపోయిన బొలెరో ట్రాలీ వాహనం

పొంగి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహాముత్తారం మండలంలోని పెగడపల్లి- కేశవపూర్ గ్రామాల మధ్య పెద్దవాగు లో లెవల్ వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాటారం- మేడారం రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో పత్తి, వరి నార్లు నీట మునిగిపోవడంతో వందలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో నివాసితులు ఇబ్బందులకు గురయ్యారు. కాగా భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నేపథ్యంలో ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

# రేవంత్ కీలక నిర్ణయం

ఇవ్వాలని, ప్రతి యూనివర్సిటీలో వివిధ అంశాలపై లోతైన చర్చ, వాస్తవాల వెల్లడికి అభివృద్ధి చరిత్రకు సంబంధించిన అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య.. ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యా సూచికలో తెలంగాణ అట్టడుగున ఉందని, తామంతా ఉస్మానియా విశ్వ విద్యాలయంలోనే చదువుకున్నామని, ప్రపంచ దేశాలన్నీ తిరిగి వచ్చామని, ప్రస్తుతం ఓయూలోనూ విద్యా ప్రమాణాలు పడిపోయాయని ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ శాంతా సిన్హా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి తాము ఇప్పటికే మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**త్వరలో నిర్ణయం!**

విద్యా వ్యవస్థలో తీసుకురావల్సిన మార్పులపై విధాన పత్రం రూపొందిస్తే.. దానిపై చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని రేవంత్ అన్నారు. ఆయా అంశాలపై క్యాబినెట్ సబ్ కమిటీతోనూ చర్చించాలని వారికి సూచించారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రపంచ బ్యాంకు, ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు అతి తక్కువ వడ్డీకి, దీర్ఘకాల రుణాలు ఇస్తాయని, ఇప్పటికే పలు రాష్ట్రాలు వాటి సాధనకు ప్రయత్నిస్తున్నాయని ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య.. ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఆ అంశాన్ని పరిశీలిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో 11 శాతంగా ఉన్న విద్యా శాఖ బడ్జెట్ తెలంగాణ ఏర్పడిన తర్వాత 6.4 శాతానికి పడిపోయిందని, విద్యా వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్ పెంపు అవసరమని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇద్దరం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని, కచ్చితంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి బడ్జెట్ పెంచుతామని రేవంత్ తెలిపారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తేవాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, బడ్జెట్ కేటాయింపులు తప్పకుండా పెంచుతామని భట్టి విక్రమార్క తెలిపారు. భేటీలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన గురుకుల ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం

**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న మాధవి ఇటీవల జరిగిన బదిలీ ప్రక్రియలో కొత్తకోటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి ఆధ్వర్యంలో ఆమెను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీక్కోలు పలికారు. గత ఆరేళ్లుగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా మాధవి అందించిన సేవలను ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోత్స్న, సుధాకర్ రెడ్డి, ప్రియాంక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సర్కార్‌లో ఆర్థిక విధ్వంసం జరిగింది

పర్యటించారు.ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... బీఆర్ఎస్‌ను వారే కూల్చుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే ఆ పని చేయండి

కలిసి ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. అతన్ని జైల్లో వేశాము.' అంటూ వారిని బ్లాక్ మెయిల్ చేశాడు. ఇదే విషయాన్ని పేర్కొంటూ రాష్ట్ర డీజీపీ.. ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే.. ఏమాత్రం సంకోచించకుండా 1930 కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.తెలంగాణ డీజీపీ పోస్ట్.. "ఇలా పోలీస్ డీపీ ఫోటో పెట్టుకున్న అపరిచితులు ఫోన్ చేసి మీకు సంబంధించిన వాళ్లు పట్టుబడ్డారని, లేదా వాళ్ల పేరు మీద ఇల్లీగల్ డ్రగ్స్ కొరియర్లు వచ్చాయని, వాళ్లు ఇంకేదో పెద్ద తప్పు పని చేశారని మిమ్మల్ని టెన్షన్లో పెట్టి బురిడీ కొట్టిస్తారు. అలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి." అని డీజీపీ పోస్ట్ చేశారు.

## మాట నిలబెట్టుకునే కల్చర్ మాది

ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన సిద్ధిపేటలో మీడియా సమావేశం నిర్వహించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రగతి భవన్, సెక్రటేరియట్‌కు ఎవ్వరినీ రానిచ్చేవారు కాదని, కాంగ్రెస్ హయాంలో దీన్ని మార్చి ప్రజాపాలన తీసుకొచ్చామని ఆయన చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ.." ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కల్చర్ మాది. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపిస్తున్నాం. తొందరలోనే 6గ్యారంటీలను అమలు చేస్తాం. ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోకపోవడం వల్లే కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు. కాంగ్రెస్ కార్యకర్తలు మాఫీ కాని అర్హులైన రైతులను గుర్తించి మాఫీ అయ్యేలా చూడాలి. ఆగస్టు 15లోగా అందరికీ రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తాం. ఆనాడు యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా ఉన్నప్పుడు రూ.70వేల కోట్లు మాఫీ చేసాం. కేసీఆర్ దళిత సీఎం అని చెప్పి ఎస్సీలను మోసం చేస్తే, మేము బట్టి విక్రమార్కను డిప్యూటీ ముఖ్యమంత్రిగా చేసి వారి ఆత్మ గౌరవాన్ని పెంచాం. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. మేము 7నెలల్లోనే ఉద్యోగాల భర్తీ మొదలుపెట్టాం. తెలంగాణ రైతులు ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మవద్దు. కేంద్రంలో మోడీ కూడా రెండు కోట్ల ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేశారు. 25కోట్ల మందికి సహాయం చేశానని చెప్పుకుంటున్న మోడీ, ఎవరికి చేశారో బయటపెట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ ఉక్కు, స్పెషల్ స్టేటస్ కోసం మేము కూడా పోరాడుతాం" అని అన్నారు.

## ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్

సెం.మీ.లకు పైగా వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ వెల్లడించింది. పలు ప్రాంతాల్లో గంటకు 50కి.మీ.ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించింది. ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడతాయని వెల్లడించింది. గురువారం ఒక్క రోజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో 11.3 సెం.మీ.ల వర్షపాతం నమోదైంది.



# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

## - మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా అధికారులకు తెలియజేయాలని, ఏ సమయంలో ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి అక్కడికి చేర్చాలని, అలాగే పునరావాస కేంద్రాల్లో వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున గ్రామాల్లో, పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంక్స్, క్లీనింగ్ చేయాలని, డ్రైనేజ్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ ఎంపీ నామ సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, జిల్లా ప్రధాన వైద్యశాలలో సరిపడ మందులు సిద్ధంగా వుండే విధంగా చూసుకోవాలని, అంటు వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, అధికారుల అందరూ సమన్వయంతో కలిసి పని చేస్తూ ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలన్నారు.

# రైతు రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ, ఊరేగింపు సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక లాంటివాడని, రైతు పంట పండించకపోతే ఎంత ఆస్తి ఉన్నా లాభం లేదని, మనందరకు అన్నం పెట్టే రైతు కష్టాలలో ఉండకూడదని, రైతు కన్నీరు పెట్టకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని, అదేవిధంగా భవిష్యత్తులో కౌలు రైతులకు, రైతు కూలీలకు సాయం చేయబోతుందని, వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్లు రూపాయలు అప్పుతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకపోయినప్పటికీ, సొంతంగా నిధులు సమకూర్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ కేవలం లక్ష రూపాయలు రుణమాఫీ ప్రకటించినప్పటికీ, నెరవేర్చలేకపోయిందని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం ఎనిమిది నెలలు అయినప్పటికీ ఇచ్చిన మాటకు 2 లక్షల రైతుల రుణమాఫీ చేయడం జరిగిందని, తెలిపారు. ఇలాంటి ప్రభుత్వమే రైతుకు కావాలని, పాల్గొన్న రైతులంతా సంబరాలతో ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీటీసీలు నల్ల మోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, సునీత,ఎమ్మార్వో సుధాకర్, ఏవో తారాదేవి, ఏఈఓ మున్ని, సీఈవో ముత్తయ్య,నాగయ్య, షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, చల్ల మల్లయ్య, దేవండ్ల రామకృష్ణ, ఇమ్మడి రామనాథం, కొమ్మినేని శ్రీను విట్ట శ్రీను, మాలోత్ బావ్ సింగ్, గుగులోతు చింటూ, అజ్మీర రాందాస్, కోలా వెంకటేశ్వర్లు బండి లక్ష్మీ నర్సు, డేరంగుల తిరపయ్య, బద్దల శేఖర్, దుద్దుకూరి నాగేశ్వరరావు జలగం శ్రీను దొడ్డ వేణు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, రబ్బానీ పాషా, ధరావతులాలు, శీలం పుల్లయ్య బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు







# కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

## - రైతు సంబరాల్లో పలు చోట్ల హాజరు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల కళ్ళల్లో ఆనందం నింపాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రైతు సంబరాల్లో భాగంగా గురువారం ఆయన ఖమ్మం మార్కెట్ లో దిగుమతి శాఖ అద్యక్షులు దిరిశాల చినవెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, రఘునాథ పాలెం మండలం శివాయిగూడెం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేడు అన్నదాతల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమకావడం తెలంగాణ రైతన్న చరిత్ర లో సువర్ణక్షరాలతో లిఖించాల్సిన రోజని రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షం గా ఉంచి అభివృద్ధి పథంలో నడిపియాలని రైతులందరు ఆశీర్వదించారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడ్తూ మాపై నమ్మకం తో అధికార పిఠాన్ని ఇచ్చిన యావత్ తెలంగాణ రాష్ట్ర రైతన్న ఋణం తీర్చుకునే శుభతరుణం ఈ రోజని ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో శివాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వీరితో పాటు మాజి ఏఎంసి ఛైర్మెన్ మానుకొండ రాధకిషోర్, కార్పొరేటర్ మలీదు జగన్, కొప్పెర ఉపేందర్, గుత్తా వేంకటేశ్వరరావు, సాదే శంకర్, తల్లాడ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తం

## - వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి

## - అత్యవసర సమయాల్లో అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబరు 8712659111

## - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జలాశయాలు, చెరువులు, వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అత్యవసర సమయాల్లో సహకారం అందించేందుకు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబరు 8712659111 అందుబాటులో వుంటుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక పోలీసులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎలాంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు,సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉండటంతో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు.విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



నేడు వనపర్తి నియోజకవర్గ కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ మూడు రోజులు గా ఎడ తెరుపు లేకుండా కురిసే వర్షాల పట్ల ప్రజల మరియు అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు.చెరువులు, కుంటలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్న చోట్ల రాక పోక లపై దృష్టి సాగించాలి. కూలి పోయే పాత ఇండ్ల లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలి.విద్యుత్ స్థంబాలు, ట్రాన్సపార్మార్ లు ఉన్న చోట జాగ్రత్త వహించాలని కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక






## మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'అక్షరాల తోవ' కథా, కవితా కార్యశాల

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : 'అక్షరాల తోవ 'సాహితీ సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఖమ్మంలోని మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రచనలు చేయడం ఎలా అనే అంశైంపె కథా, కవిత కార్యశాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాలతోవ నిర్వాహకులు నామ పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్ పాల్గొని కథా రచనలో వస్తువు సేకరణ, కథనం, మలుపు, ముగింపు ఎలా ఉండాలి, ఎలా రాయాలి అనే అంశాలైపె విద్యార్థులకు కథల ద్వారా అవగాహన కల్పించారు. వారి ద్వారా చిన్న చిన్న కథలు చెప్పించగలిగారు. తొలుత బాలసాహితీ వేత్త, పాఠశాల ఉపాధ్యాయుడు సయ్యద్ షఫీ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి మాట్లాడారు. అక్షలతోవ వారు తమపాఠశాలలో కార్యశాల నిర్వహించడం సంతోషదాయకమన్నారు. తెలుగు భాష మీద మమకారం పెంచుతూ సాహిత్యం పట్ల అభిమానం పెంచాలనుకోవటం దానిపై ఈ సంస్థ చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. అధ్యయనం, పరిశీలన పెంచుకుని రానున్న రోజుల్లో విద్యార్థులు గొప్ప సాహితీవేత్తలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాల బాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి

### -సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుబాబు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దు. పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటాం .ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలి.

## శిథిల వ్యవస్థలో పెద్దమందడి బిసి బాలుర వసతి గృహం

### - పట్టించుకోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు




**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని బిసి బాలుర వసతి గృహం శిథిల వ్యవస్థ కి చేరుకుంది, వర్షాకాలం కావడంతో చుట్టూ పరిసరాల ప్రాంతాల గుంతలలో వర్షపు నీలు నిల్వచేరి, దోమలు బెడత ఎక్కువై విద్యార్థులు,అనారోగ్యాల పాలై అవస్థపడుతున్నారు. ఏడ తెరిపి కురుస్తున్న ముసురు వర్షాల వల్ల,వసతి గృహ భవనం పైకప్పు, చుట్టూ గోడలు చిల్లు పడి నీటి తేమ గదిలోకి చేరతుంది, అది ఎప్పుడు కూలుతుందో అని విద్యార్థులు వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.భవనంపై కప్పు శత్తూ లేకపోవడంతో,వర్షపు నీరు నేరుగా గదిలోకిచేరి చిత్తడిగా మారాయి, ఇదిఇలా ఉండగా చుట్టు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో, విద్యార్థులు స్కూల్కి వెళ్ళక కుక్కలు, పందుల కు నివాస గృహంల మారింది. ప్రక్కనే బై పాస్ రోడ్డు ఉన్నందున,విద్యార్థులు ఆదివార సెలవులో ఆడుకోవటానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ కళాశాల మైదానం లో కి ఒక్కొకరు రోడ్డు దాటే తరుణం లో పమాధం పొంచి ఉంది ,కాంపౌండ్ ఉంటే విద్యార్థులు అందరు ఒకె సారి మైదానానికి చేరుకుంటే ఎటువంటి ఇబ్బందీ ఉండదు అని,ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులను తల్లితండ్రులు కోరుతున్నారు.

## కలిసి పని చేద్దాం శాంతి భద్రతలను కాపాడుదాం

### - జిల్లా ఎస్పీ గిరిధర్ గారిని కలిసి సన్మానించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా ఎస్పీ గా మీరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా నేను సమన్వయంతో కలిసి వని చేస్తూ శాంతి భద్రతలను కాపాడదామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్పి గిరిధర్ తో ఆయన శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. సందర్భంగా వారు వలు అంశాలపై చర్చించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో "లా అండ్ ఆర్డర్" పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగల్ విండో అధ్యక్షుడు సాయిచరణ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చెంచు గిరిజన ఉంటున్న పూరి గుడిసెలకు తారుపాలు పట్టాలు మంజూరు చేయాలి

### - ఏపీఓకు రమేష్బి. కు వినతి పత్రం ఇచ్చిన గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం

**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు :** చెంచు గిరిజన. పూరి పురుషులకుతారుపాలు పట్టాలుమంజూరు చేయాలని. శ్రీశైలం ఐటీడీఏ. ఏపీవో రమేష్. కు కొమరం భీమ్ ఆదివాసి చెంచు.గిరిజన. సంక్షేమ.సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం ఉడుముల వెంకటేశం ఆయన కలిసివినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆయనతో మాట్లాడుతూ రాష్ట్రంలో భారీగా వర్షాలు తినడం వల్ల చెంచు గిరిజనులు ఉంటున్న పూరిగుడిసెలు కారణం వలన తిను బండారాలు. తడిసిపోవడమే కాకుండా పూరి గుడిసెల్లోకి పాములు తేళ్లు విషపురుగులు పూరి గుడిసెల్లో ఈ వస్తున్నాయని వర్షం పడ్డప్పుడు ఇబ్బందికరంగా ఉంటుందని. ప్రభుత్వం గిరిజనులు ఉంటున్న పూరి గుడిషలకు తార్పాల్ పట్టాలు మంజూరు చేయాలని. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో. గిరిజనులకు విష జ్వరాలు వ్యాపించకుండా. హిందూ జాగ్రత్త చర్యగాపెరిగినవైద్యసౌకర్యాలు అందించాలని.వ్యవసాయం చేసుకుంటు న్న చెంచు గిరిజనులకు ఎరువులు పంపిణీ చేయాలని. ఏపీవో గారిని కోరడమైనది స్పందించిన ఆయన ఈ విషయాలను పీవో గారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగినది వారిని కలిసిన వారిలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం కుడుముల కన్న దాసరి కొల్లమయ్య మల్లమ్మ. పోతమ్మతదితరులు పాల్గొన్నారు

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి

### -సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగులు మీరా



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దు.పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటాం .ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలి.

## వృద్ధునికి రెండు చక్రాల సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన వృద్ధుడు నరాల శాంతన్న కు రెండు చక్రాల సైకిల్ ను ఎమ్మెల్యే మెగా రెడ్డి అందజేశారు. వృద్ధుడు శాంతన్న గత కొంతకాలంగా మోకాల్ల నొప్పులతో బాధపడుతూ నడవలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాడు. ఇదే విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శాంతన్న కు రెండు చక్రాల సైకిల్ ను అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి అలాగే గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కి శాంతన్న కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, గుండెల ఆంజనేయులు, కొండన్న, అల్వాల సుదర్శన్ రెడ్డి, మనగిల్ల తిరుపతిరెడ్డి, శాంతన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఈ నెలాఖరుకు 'అన్న క్యాంటీన్'ల పనులు పూర్తి

**కల్లూరు, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర ప్రభుత్వ వచ్చే నెలలో 'అన్న క్యాంటీన్'లు లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో, నగరంలోని అన్ని అన్న క్యాంటిన్ భవనాల మరమ్మతులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ ఏ.భార్గవ్ తేజ ఆదేశించారు. శుక్రవారం నగరంలో కల్లూరు ఎస్టేట్లోని సెట్యూర్ కార్యాలయం సమీపంలో, వై జంక్షన్ పరిమళ నగర్, కలెక్టరేట్, ప్రభుత్వ ఆసుపత్రి, పాత బస్టాండ్ల నందు జరుగుతున్న అన్న క్యాంటిన్ల భవనాల మరమ్మత్తు పనులను కమిషనర్ పరిశీలించారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దని, ప్రభుత్వ విధివిధానాల మేరకు అన్ని సౌకర్యాలను కల్పించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఎంఈలు షాకీర్, శేషసాయి, డిఈఈలు రవిప్రకాష్ నాయుడు, గిరిరాజు, రాజశేఖర్, ఏఈలు దినేష్, జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ

ఎమ్మిగనూరు, తెలంగాణ ముచ్చట్లు : రోటరీ క్లబ్ ఆఫ్ ఎమ్మిగనూరు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఉదయం వైయస్సార్ సర్కిల్ లో గల ఎయిడ్ సెంటర్ మానసిక విద్యార్థిని విద్యార్థుల విద్యాసదనం నందు గౌరవ ముఖ్య అతిధులు విశ్రాంత రహదారుల శాఖ అధికారి కె ఆర్ నరసింహారెడ్డి , యోగ గురువులు ఆర్ ప్రభాకర్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ ఎమ్మిగనూరు అధ్యక్షులు కేఆర్ నటరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ రావు, కోశాధికారి బైలుప్పల షఫీయుల్లా, ఉపాధ్యక్షులు ఎం సి శివకుమార్, సహాయ కార్యదర్శి కురువ బీరప్ప మానసిక వికలాంగులకు విద్యార్థిని విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. మానసిక విద్యార్థిని విద్యార్థులకు సహాయం చేయడం సాక్షాత్తు ఆ దేవదేవునికి సేవ చేయడమే, వికలాంగులకు గుర్తించి సేవలందించడంలో తృప్తి ఆనందం కలదని ముఖ్య అతిథులు అన్నారు. మానసిక వికలాంగులైన విద్యార్థినీ విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని రోటరీ క్లబ్ ఎమ్మిగనూరు అధ్యక్షులు కేఆర్ నటరాజ్ రెడ్డి అన్నారు. మానసిక వికలాంగులైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆపిల్ డయాగ్నిక్ ల్యాబ్ ద్వారా ఉచితంగా ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తామని ఆపిల్ డయాగ్నటిక్ అధినేత కురువ బీరప్ప తెలిపారు. ఈ మానసిక విద్యార్థిని విద్యార్థుల సహాయ సహకార కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు బైలుప్పల షఫీయుల్లా మాచాని శివకుమార్ శ్రీనాథ్ రెడ్డి ఈ మహానందయ్య శెట్టి మాచాని వెంకటేశ్వర్లు మాచాని శ్రీధర్ బూదూరు శివారెడ్డి మాచాని సోమేశ్ కారుమంచి ఈరన్న గౌడ్ మాల రవిచంద్ర తదితర సభ్యులు పాల్గొని మానసిక వికలాంగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.




## విరాళాల సేకరణలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి

### “విరాళాలు అందించి భవిష్యత్ తరాలకు పునాది వేయండి” “స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు”

పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు : పులివెందుల నియోజకవర్గం స్థాయిలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి గత 15 సంవత్సరాలు గా విద్య, వైద్య, పర్యావరణ రంగాలతో పాటు అన్ని సామాజిక కార్యక్రమాలలో ఎనలేని సేవలందిస్తున్న విషయం పులివెందుల ప్రాంత వాసులకు తెలిసిందే. కరోనా లాంటి విపత్తు లలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలకు మెచ్చిన పెరుమాళ్ళ రాజేష్ గుప్తా అనే వ్యాపార వేత్త సొంత భవనం లేక ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కూడా ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే విద్యార్థులకు ఉచిత కోచింగ్, నిరుద్యోగ యువతకు, మహిళలకు స్వయం ఉపాధి కొరకు శిక్షణా కార్యక్రమాలతో పాటు నేత్ర సేకరణ కేంద్రం బాడుగ లేదా ప్రభుత్వ భవనాలలో సేవలందిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు గమనించిన ఆయన సొంత భవన నిర్మాణం చేసుకునేందుకు స్థలం వితరణ చేశారు. అ స్థలం లో భవన నిర్మాణం కొరకు విరాళాలు సేకరిస్తున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు తెలిపారు. సమితి మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధం గా ఉందని కావున ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు ప్రతిఒక్కరు స్పందించి విరాళాలు అందజేసి సేవలకు సహాయ సహకారాలు అందించాలని స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం కోరారు. దాతలు ఇచ్చే విరాళాలకు (80 జీ) వంద శాతం పన్ను రాయితీ వర్తిస్తుంది అని,విరాళాలు అందించే దాతలు 9966509364 కి సంప్రదించగలరు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు.

# అనాది నుంచి ఏ ధర్మం ఆచరణలోకి వస్తుందో అదే సనాతన ధర్మం

### - డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే
### - రాంపురంలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





ఫ్యామిలీ, తెలంగాణ ముచ్చట్లు : సృష్టి ఆరంభం నుండి ఏ ధర్మం ఆచరణలోకి వస్తుందో అదే సనాతన ధర్మమని, సమాజాన్ని అంతటినీ కలిపి ఉంచేదే ధర్మమని మన మహర్షులు ఆచరించి మనకు అందించిన ఈ ధర్మమే శ్రేష్ఠమైన ధర్మమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. ప్యాపిలి మండలం, రాంపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు సనాతన ధర్మాన్ని గురించి వివరించారు. గత నాలుగు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై డాక్టర్ దేవి దయానంద్ సింగ్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. గోపూజ మరియు కుంకుమార్చనలు అర్చకులు లింగేశ్వర, కంచి రాంప్రతాప్ భక్తులందరితో చేయించారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప మండలాధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, ఎస్.నాగిరెడ్డి, కృష్ణమూర్తి, ఆదినారాయణ, మనోహర్, నరేశ్, ఓబుల రెడ్డి , శ్రీనివాసులు, రంగన్న రమేశ్, జయరంగయ్య, నాగభూషణంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ గ్రామాల నుండి కూడా పాల్గొన్నారు. భక్తులందరికీ మహా ప్రసాదం ఏర్పాటు చేశారు.

## కుల అహంకార దాడులపై దృష్టి పెట్టండి

### - ఆదోని, ఎమ్మిగనూరు లలో మొహరం సందర్భంగా దాడి చేసిన వారిని అరెస్టు చేయండి
### - యం డి ఆనంద్ బాబు కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న కుల దురహంకారపు దాడుల పట్ల జిల్లా ఎస్పీ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆదోని, ఎమ్మిగనూరు మండలాలలో మొహరం సందర్భంగా దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. జిల్లాలో రోజు రోజుకు కుల అహంకార దాడులు పెరిగిపోతున్నాయని, వాటిని నియంత్రించడంలో పోలీసులు విఫలమవుతున్నారన్నారు. ఆధిపత్య అహానికి తోడు రాజకీయ జోక్యం పెరగడంతో పోలీసులు సైతం పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మొహరం వస్తుందంటేనే గ్రామాలలో కుల అహంకార జోక్యం ఉంటుందన్న విషయం తెలిసి కూడా వాటిని ముందస్తు నివారించడంలో ఎలాంటి ప్రయత్నం ఉండడం లేదన్నారు. మోహరం సందర్భంగా అలాయి దగ్గర దళితుడి డప్పు మోగందే కాలు కదిపే పరిస్థితి లేనప్పటికీ, దళితులను అలాయికి దూరంగానే ఉంచుతూ వస్తున్నారన్నారు. ఆదోని పట్టణంలో వసంత నగర్ లో డప్పు కళాకారుడు లక్ష్మన్న పై దాడి మరవకముందే, నిన్న మొహరం సందర్భంగా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామంలో అలాయి దగ్గర దళితులు సావుసోని ఆడరాదు అంటూ మూకుమ్మడి దాడి చేశారన్నారు. అలాగే ఆదోని మండలం పెద్ద హరివాణం గ్రామంలో దళితుడైన రంగప్పను మాతోపాటు నువ్వు ఆడతావా అంటూ కులం పేరుతో దూషిస్తూ బయటకు గెంటారన్నారు. మా నాన్నను ఎందుకు అవమానించారు అని అడగడానికి వెళ్లిన నాగరాజును, నాగమ్మను కులం పేరుతో దూషించి దాడి చేస్తే నెత్తి పగిలి కుట్లు పడ్డాయన్నారు. దళితులపై దాడి చేసిన వెంకటేష్, గణేష్, భీమేష్, ఊరుకుందులను ఇలాంటి అహంకార పూరిత దాడులు జరగకుండా వెంటనే అరెస్టు చేయాలన్నారు. వెల్దుర్తి మండలం, రత్న పల్లె గ్రామంలో దళిత మహిళపై దాడి జరిగి నెల రోజులు పూర్తయిన ఇప్పటికీ కనీసం కేసు కూడా నమోదు చేయలేదంటే.. ఆధిపత్య అహంకారానికి పోలీసు వ్యవస్థ ఎలా అనిగిమనిగి పనిచేస్తుందో అర్థమవుతోందన్నారు. జిల్లాకు వచ్చిన నూతన ఎస్పీ, కలెక్టర్ లైన దళితులపై జరుగుతున్న కుల అహంకార దాడులను నియంత్రించాలని, లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## నూతన కలెక్టర్ ను కలిసిన గూడూరి ఎరక్షన్ బాబు

తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌరవనీయులు తమీమ్ అన్సారియా గారిని మర్యాదపూర్వకంగా కలసిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా యర్రగొండపాలెం నియోజకవర్గం లోని తాగునీటి సమస్యపై కలెక్టర్ గారికి వివరించారు, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.





## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం


కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా,కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ మధుసూదన్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, నంద్యాల జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరమ పూజ్యులు శ్రీ రామ్మూర్తి స్వామి వారి వైకుంఠ సమారాధన కార్యక్రమ ఆహ్వానం



ఆదోని, తెలంగాణ ముచ్చట్లు : ఆదోని మండల పరిధిలోని పెద్ద తుంబలం గ్రామం నివాసస్థులు రామ్మూర్తి ఆచార్ జోషి ఆషాడ శుద్ధ తృతీయ రోజున వెంకటేశ్వరుని పాద పద్మము చేరినారు అన్న విషయం అందరికి తెలిసిన విషయమే. వీరు ఎస్.ఎం.కే.వి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడిగా, హెడ్మాస్టర్ గా విధులు నిర్వహించి ఎందరో విద్యార్థినీ ,విద్యార్థులకు విద్యను బోధించి ఉన్నత స్థాయిలను పొందుట కు విశేష కృషి చేసి మూడు సంవత్సరాల కిందట పదవీ విరమణ పొందారు. ప్రముఖ జ్యోతిష్యులుగా ప్రజలకు విశేష జ్ఞానాన్ని, ధర్మసందేహాలను ,దేవాలయ వ్యవస్థను , హిందూ సనాతన ధర్మం , సాంప్రదాయాల పట్ల జ్ఞాన బోధ చేసేవారు, ఆయుర్వేద శాస్త్రం నందు నిపుణులై రక్త పోటు, చక్కెర వ్యాధి, మూత్రపిండ వ్యాధి, సంతానలేమి ఇలాంటి పలు ఆరోగ్య సమస్యలపై ప్రజలకు ఉచితంగా ఆయుర్వేద ఔషధాన్ని ఇచ్చేవారు. వీరు 2021 సంవత్సరమునందు కేచరి యోగ లక్ష్మి నృసింహ స్వామి ట్రస్ట్ అనే ట్రస్ట్ ను నెలకొల్పి, కరోనా సమయంలో కరోనా వ్యాధి నిర్మూలనకు విశేష అవగాహన కల్పిస్తూ, కోసిగి మండల కేంద్రం నందు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కల్పించి వందల మంది మహిళల అభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారు. ఇలాంటి వ్యక్తి జూలై మాసానా ఎనిమిదవ తేదీ నందు శ్రీ వెంకటేశ్వరని యొక్క పాదాల చెంతకు చేరారు .రేపటి రోజున వీరి యొక్క వైకుంఠ సమారాధన కార్యక్రమాన్ని పెద్ద తుంబలం గ్రామం నందు వారి స్వగృహంలో నిర్వహించడం జరుగుతుంది. కావున స్వామి వారి భక్త బృందం,శిష్య బృందం,అందరూ కుడా రామ్మూర్తి స్వామి వారి వైకుంఠసమారాధన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కుటుంబ సభ్యులు ఐనా మేము మీకు తెలియజేస్తున్నాము.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



## ఆకస్మికంగా తనిఖీ చేసిన కనిగిరి ఆర్డీవో

### తాసిల్దార్ కార్యాలయాలు, సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కనిగిరి ఆర్ డి ఓ

ప్రకాశం జిల్లా పొదిలి, తెలంగాణ ముచ్చట్లు : కొనకనమెట్ల తాసిల్దారు కార్యాలయాలను మండలాల్లోని సచివాలయాలను ఆకస్వీకంగా తనిఖీ చేసిన కనిగిరి ఆర్డిఓ జాన్ ఎర్విన్.విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించిన కనిగిరి ఆర్డీవో జాన్ ఎర్విన్.సిబ్బంది సర్టిఫికెట్ల విషయంలో ఎప్పటికప్పుడు పనిచేయాలి కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్ కార్యాలయాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి సమస్యలు పరిష్కారమే దిశగా పనిచేయాలని సిబ్బందికి సూచించిన కనిగిరి ఆర్డిఓ జాన్ ఎర్విన్.తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించెనని రెండు మండలాల సిబ్బందిని హెచ్చరించిన కనిగిరి ఆర్డిఓ జాన్ ఎర్విన్..ఆకస్మిక తనిఖీలో భాగంగా కనిగిరి ఆర్డిఓ జాన్ ఎర్విన్ వెంట ఉన్న పొదిలి కొనకనమిట్ల తహసిల్దార్లు షేక్ మహమ్మద్ జియా, షేక్ సాజిదా, పొదిలి ఆర్ ఐ కిలారి సుబ్బారావు మరియు విఆర్ఓలు పాల్గొన్నారు




## దోమ కాటువల్ల వచ్చు వ్యాధులపై అవగాహన

పులివెందుల, తెలంగాణ ముచ్చట్లు : పులివెందుల పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం పరిసర ప్రాంతాలలో లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అమల్ రాజ్ ఆదేశాల మేరకు లయోలా డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మున్సిపాలిటీలో పని చేస్తున్న డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సహకారంతో శుక్రవారం దోమ కాటు వల్ల వచ్చే డెంగ్యూ వ్యాధి పై స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు పరిసర ప్రాంతాలలో ఉన్న మురుగు కాల్వల లోని చెత్తను తొలగించి మురుగు నీటిని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందువల్ల దోమలు దరి చేరవని. ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉంచడం వల్ల దోమలు ఆవాసాలను ఏర్పరచుకొని వ్యాధులు ప్రభలుతాయని ప్రజలకు సూచించారు.



## మృతుడి కుటుంబానికి ఆపన హస్తం

అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు : అనంతపురం పట్టణంలో వినాయక నగర్ చెందిన రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యం బాగా లేక మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కి తెలిసిన వెంటనే దాతల సహకారంతో 20 కేజీల బియ్యం ప్యాకెట్ తో పాటు ఒక నెల కి సరిపడే సరుకులు వాటి కుటుంబ సభ్యులకి మృతుడు వారి అమ్మకి శ్రీలత గారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రమేష్ గారి వారి తల్లి శ్రీలత గారికి కుటుంబ సభ్యుల తోడు ఎవరు లేరు ఇలా జరగడం చాలా బాధాకరం రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు ద్వారా గతంలో 7000 రూపాయలు ఇవ్వడం జరిగింది ప్రస్తుతం ఒంటరి మహిళ కాబట్టి ఒక నెలకు సరిపడినంత సరుకులు ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో ఆమెకు అవసరమైన సహకారాలు అందిస్తామని ఈ యొక్క కార్యక్రమం ద్వారా తెలియజేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త సంబంధం ట్రైన్ ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ సదానంద కుమార్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి

### అవినీతికి పాల్పడిన సబ్ రిజిస్ట్రర్లను, జిల్లా రిజిస్టర్ ను సస్పెండ్ చేయాలి




కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, బాధితుడు అన్నయ్య, జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ఆరోపించారు. రిజిస్టర్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ 1982వ సంవత్సరం ప్రెస్ లో పని చేస్తున్నందుకు ప్రభుత్వం ఆనాడు మూడు చెట్ల స్థలాన్ని సర్వే నంబర్ 19/136 337 లో ప్లాట్ నెంబర్ 48నీ ఆర్.ఏ పెద్దయ్యకు ఇచ్చారు. ఆర్.ఏ పెద్దయ్య 1986లో చనిపోయారు. అనంతరం వారి కుమారులు స్థలంలో పునాదులు వేసుకొని గుడిసె నిర్మించుకున్నారు. 2022 డిసెంబర్ 19వ తేదీ 19304/2022 డాక్యుమెంట్ నంబర్తో ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమార్కులకు కర్నూలు సబ్ రిజిస్టర్ 1 చైతన్య రాయులు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. విషయం తెలుసుకున్న బాధితులు జిల్లా రిజిస్టర్కు కంప్లైంట్ చేస్తే మళ్లీ తిరిగి అదే స్థలాన్ని సబ్ రిజిస్టర్ ప్రవీణ్ కుమార్ 2023 ఫిబ్రవరి 16వ తేదీ డాక్యుమెంట్ నెంబర్ 2401/2023 ఫేక్ డాక్యుమెంట్ లతో, అలాగే తాసిల్దార్ వెంకటేష్ నాయక్ పేరుతో ఒక ఫేక్ జెన్యూన్ సర్టిఫికెట్గా చూయించి మరోసారి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయం పైన బాధితుడు స్పందనలో కంప్లైంట్ ఇస్తే జిల్లా రిజిస్టర్ కు సంబంధిత రిజిస్ట్రేషన్ లపై విచారణ చేయాలని ఆదేశించారు. జిల్లా రిజిస్టర్ ఉద్దేశపూర్వకంగా ఫేక్ సర్టిఫికెట్లతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న అక్రమార్కులను, ఫేక్ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టర్ లను కాపాడడానికి బాధితుడిని జెన్యూన్ సర్టిఫికెట్ తీసుకురావాలంటూ ఇబ్బంది పెడుతున్నాడు. తాసిల్దార్ కార్యాలయం నుండి 2401/2023 సంబంధించినవి ఫేక్ సర్టిఫికెట్లని నిర్ధారించినవి, ఫ్లాట్ నంబర్ 45 పెద్దయ్యకు కేటాయించినట్లు తాసిల్దార్ ఇచ్చిన లిస్టు, ఫీల్డ్ లో పెద్దయ్య వారసులు ఉన్నట్లు సర్వేర్ ఇచ్చిన రిపోర్టును సబ్మిట్ చేసిన అక్రమార్కుల నుండి మామూలు వసూలు చేసి జిల్లా రిజిస్టర్ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు. అలాగే కల్లూరు సబ్ రిజిస్టర్ ఆఫీసులో 12105/2023, పద్మశాలి పేద పిల్లలకు చదువుకోవడానికి ఇచ్చిన హాస్టల్ స్థలాన్ని 12106/2023 డాక్యుమెంట్ నెంబర్ లో అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. 1282/2023, 7919/2024 డాక్యుమెంట్ నంబర్లపై విచారణ చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టర్ లపై చర్యలు తీసుకొని, వారిని కాపాడుతున్న కర్నూలు జిల్లా రిజిస్టర్ సిహెచ్ నాగలింగేశ్వర రావు గారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, రైతు సంఘం నాయకులు దస్తగిరి పాల్గొని ప్రసంగించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, నగర అధ్యక్ష కార్యదర్శులు గౌతమ్ హుస్సేన్ భాష నగర నాయకులు మహేష్ శివశంకర్ జిల్లా నాయకులు శంకర్ బాధితుడి మిత్రులు మద్దిలేటి, సజీవరావు, భాస్కరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ ఘటన అత్యంత క్రూరం

### - వై సీ పీ నేతలపై మరియు,ప్రజా ప్రతినిధులపై దాడులు, అక్రమ కేసులు సరికాదు
### - ప్రజాస్వామ్య వాదులందరూ ఈ ఘటనలను ఖండించాలి.
### - రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను అరికట్టాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదే.
### - వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సీనియర్ న్యాయవాది మద్దూరు సుభాష్ చంద్రబోస్



పల్నాడు, తెలంగాణ ముచ్చట్లు : పల్నాడు జిల్లా వినుకొండలో గత బుధవారం రాత్రి నడిరోడ్డుపై రషీద్ అనే యువకుడిని అందరూ చూస్తుండగానే కొబ్బరి బొండాలు నరికే కత్తితో అతి దారుణంగా నరికి చంపడం అతి క్రూరమైన చర్య అని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ,సీనియర్ న్యాయవాది మద్దూరు సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం నాడు సుభాష్ చంద్రబోస్ తన కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ వినుకొండలో రషీద్ ను పట్టణం నడిబొడ్డున ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా విచక్షణా రహితంగా చేతులు తెగ నరికి అతి దారుణంగా కిరాతకంగా హత్య చేయడం ఆటవిక రాజ్యాన్ని తలపిస్తోందని సుభాష్ ఆవేదన చెందారు.హత్యకు కారకుడు ఏ పార్టీకి చెందిన వాడైనా కఠినంగా శిక్షించాలని బోస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒక పార్లమెంట్ సభ్యుడిగా మిథున్ రెడ్డి గారు పుంగనూరు పర్యటనకు వెళ్తే ఆయనపై దాడి చేసి వాహనాలు తగులపెట్టిందే కాక ఎం.పీ.మిథున్ రెడ్డి ,మాజీ ఎం.పీ రెడ్డప్ప పై మరియు తదితర వై సీ పీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని సుభాష్ అన్నారు.




## ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో జర్నలిస్టుల నిరసన కార్యక్రమం

తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా గిద్దలూరు రాజ్యసభ సభ్యుడు వైసిపి నాయకులు విజయసాయిరెడ్డి జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరసన ర్యాలీ నిర్వహించడంతోపాటు గిద్దలూరు ఎమ్మార్వో కు గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్యకు విజయసాయిరెడ్డి పై చర్యలు తీసుకోవాలంటూ జర్నలిస్టులు విన్నతి పత్రాన్ని సమర్పించారు.జర్నలిస్టుల గౌరవానికి భంగం కల్పిస్తూ విజయసాయిరెడ్డి వ్యవహరించారని స్థానిక జర్నలిస్టులు విజయసాయి రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు

కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు : జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలకు అనుగుణంగా కర్నులు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి.భూపతిరావు , డి. ఎస్. ఏ. సిబ్బందితో ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం గూడూరులో ఉన్న కే.వి.కె స్టేడియం లో ఉన్నటువంటి అద్దె షాపులు తనిఖీ చేయడం జరిగినది. షాపు రెంట్లు బకాయిలు గురించి విచారించి భవిష్యత్తులో ఇకపై బకాయిలు పెట్టవద్దని ఆగ్రహం వ్యక్తపరిచారు. అక్కడ ఉన్న సిబ్బందికి కూడా ప్రతి నెల తప్పకుండా అద్దెలను వసూలు చేయమని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు ఆదేశించారు. ఈయన వెంట వాలీబాల్ కోచ్ రవి, ఫెన్సింగ్ కోచ్ మహేశ్వరరావు, అథ్లెటిక్స్ కోచ్ కాశీ రావు శేఖర్ పాల్గొన్నారు.





## చిన్నారి వాసంతి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా మంత్రులు

ఆత్మకూరు,తెలంగాణ ముచ్చట్లు : మా వారధి న్యూస్ : నంద్యాల జిల్లా. నందికొట్కూరు మండలం ముచ్చుమర్రి గ్రామానికి చేరుకొని చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు. బీసీ జనార్దన్ రెడ్డి. ఎన్ ఎం డి ఫరూక్. ఎంపీ బైరెడ్డి శబరి. జిల్లా కలెక్టర్ రాజకుమారి. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి. ఎమ్మెల్యే జయసూర్య. ప్రభుత్వము బాధితులకు ప్రకటించిన రూ. 10 లక్షల చెక్కును చిన్నారి బాధిత కుటుంబానికి అందించిన జిల్లా మంత్రులు. జిల్లా కలెక్టర్.

## కావూరి శ్రీధర్ కు "వ్యాసమహర్షి" పురస్కారం

గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో ఈనెల 21వ తేది ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు మరియు హిందూ వీరులకు,వ్యాసమహర్షి మరియు చత్రపతి శివాజీ హైందవ శ్రేష్ట పురస్కారాలు" కర్నూలు పట్టణంలో టీజీవి కళాక్షేత్రంలో సి క్యాంపు నందు పురస్కారాలను అందిస్తున్నారు .

# సినిమా న్యూస్



# పాలరాతి బొమ్మే అంటే నమ్మేలా నెరజాన..!

సినిమాలు మాత్రమే హీరోయిన్ గా క్రేజ్ సంపాదించొచ్చు అనేది ఒకప్పటి మాట అసలు సినిమాలు ఛాన్సులు రాకపోయినా సరే సోషల్ మీడియా తో సత్తా చాటొచ్చు అని ఇప్పుడు చెప్పాల్సి వస్తుంది. కొందరు హీరోయిన్స్ కేవలం ఈ సోషల్ మీడియా వల్లే తమ ఇమేజ్ ని డబుల్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఇన్ స్టాగ్రాం లో ఫోటో షూట్స్ తో ప్రేక్షకులకు పిచ్చెక్కిస్తూ సూపర్ పాపులర్ అవుతున్నారు. అలాంటి భామల లిస్ట్ ఒకటి తీస్తే అందులో మొదటి పేరు అందాల భామ దిశా పటాని ఉంటుంది.కాల్విన్ క్లెయిన్ లో దుస్తులకు బ్రాండ్ అంబా సిడర్ అయిన అమ్మడు ఆ బ్రాండ్ ప్రమోషన్స్ ఏమో కానీ దిశాకు మాత్రం అదిరిపోయే రేంజ్ లో క్రేజ్ వచ్చింది. రోజుకొక ఫోటో షూట్ తో అప్పట్లో అమ్మడు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో దిశా పటాని ఫోటో కనిపిస్తే చాలు లక్షల కొద్దీ లైకులు వచ్చేస్తున్నాయి. దిశా పటాని ఏం చేసినా అదో సెన్సేషన్ అనిపించేలా ఆమె ఫోటో షూట్స్ ఉన్నాయి.తనపై ఫాలోవర్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం నిరాశపరచని ఈ ముద్దుగుమ్మ లేటెస్ట్ గా మరోసారి రెచ్చిపోయింది. మోడ్రెన్ లైట్ యాష్ కలర్ డ్రెస్ లో పరువాలన్నీ కనిపించేలా దిశా అందాల విందు ఫాలోవర్స్ కు కిక్ ఎక్కిస్తున్నాయి. ఒక్కసారి చూసి చూపు తిప్పుకోలేనంత అందం ఆమెది అందుకే దిశా ఫోటోలకు సోషల్ మీడియాలో అంత డిమాండ్ ఏర్పడుతుంది. దిశా కొత్త ఫోటోలు చూసి ఈ అమ్మడు పాలరాతి బొమ్మే అంటూ క్రేజీ కామెంట్స్ పెట్టేస్తున్నారు ఆడియన్స్. ఇక దిశా సినిమాల విషయానికి వస్తే ఈమధ్యనే కల్కి 2898 %ూణ% సినిమాలో తళుక్కున మెరిసింది అమ్మడు. సినిమాలో ఆమె సాంగ్ కొంతమందికి అంతగా ఎక్కకపోయినా కల్కిలో అమ్మడిని చూసి దిశా ఫ్యాన్స్ మాత్రం ఖుషి అయ్యారు. లోఫర్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చి ఆ సినిమా ఫ్లాప్ అవ్వగానే



మళ్లీ ఇటు వైపు తొంగి చూడని దిశా పటాని మళ్లీ ఈ మెరుపులు చూసి ఎవరైనా ఛాన్స్ ఇస్తే మాత్రం ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో టాలీవుడ్లో కూడా తన ఫాం కొనసాగించేస్తుందని చెప్పొచ్చు.

# 'సలార్'ని 'గేమ్ ఆఫ్ థ్రోన్స్'తో పోల్చిన కల్కి దర్శకుడు



ఒకే ఒక్క సినిమాతో ప్రభంజనం అంటే ఏమిటో చూపించాడు నాగ్ అశ్విన్. ఓవర్‌నైట్ పాన్ ఇండియన్ డైరెక్టర్ల జాబితాలో చేరాడు. రాజమౌళి-శంకర్-సుకుమార్- అట్లీ తర్వాత పాన్ ఇండియాలో గొప్ప ప్రభావం చూపించిన సౌత్ దర్శకుడిగా ఇప్పుడు నాగి పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతోంది. ఒకరకంగా నాగి పేరు ఇంటర్నేషనల్ ఇప్పుడు. కల్కి 2898 %ూణ% విజువల్స్ ని ఇంటర్నేషనల్ స్టాండార్డ్స్ లో ఆవిష్కరించేందుకు నాగి చూపించిన క్రియేటివిటీ, హార్డ్ వర్క్ కి గొప్ప గుర్తింపు దక్కింది. కల్కి దర్శకుడి పనితనంపై అంతర్జాతీయ సినీయవనికపై పని చేస్తున్న చాలా మంది క్రియేటర్లు ప్రశంసల వర్షం కురిపించారు. అయితే తనను ప్రపంచం ఇంతగా పొగిడేస్తుంటే, తాను మాత్రం ప్రశాంత్ నీల్ సినిమాని పొగిడాడు. ప్రభాస్ కథానాయకుడిగా నీల్ తెరకెక్కించిన సలార్ గొప్పతనాన్ని అతడు కీర్తించిన తీరు అసమానం. ఇటీవలి ఇంటర్వ్యూలో కల్కి 2898 %ూణ% దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రభాస్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'సలార్: సీజ్ ఫైర్ పార్ట్ 1 కి వరల్డ్ వైడ్ గా ప్రాచుర్యం పొందిన కల్ట్ అమెరికన్ ఎపిక్ ఫాంటసీ సిరీస్ 'గేమ్ ఆఫ్ థ్రోన్స్'(హెచ్‌బివో సిరీస్)కి మధ్య పోలికలు ఉన్నాయని అన్నాడు. నాగ్ అశ్విన్ ప్రస్తుతం కల్కి గ్రాండ్ సక్సెస్ ని ఆస్వాధిస్తున్నాడు. ఇంకా 'కల్కి 2898 %ూణ%' పార్ట్ 2 పనిని ప్రారంభించలేదు. అయినా ప్రేక్షకులు, మీడియా ఆసక్తి పార్ట్ 2 పై చాలా ఎక్కువగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నాగికి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ఒక ప్రేక్షకుడిగా 2024లో అతడు ఎక్కువగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఏది ముందు వరుసలో ఉంది? పుష్ప 2, సలార్ 2 అంటూ ప్రశ్నించారు. ఇతర సీక్వెల్ సినిమాలు వరుసలో ఉన్నాయి. కానీ అవేవీ కాదని సలార్ 2 కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని నాగ్ అశ్విన్ బదులిచ్చారు. నేను ప్రభాస్ వైపు మొగ్గు చూపుతున్నాను. పక్షపాతంతో ఉన్నను! అని కూడా అంగీకరించాడు. ఇంటర్వ్యూలో నాగి ఇంకా ఇలా అన్నాడు. నేను సలార్‌ని 'గేమ్ ఆఫ్ థ్రోన్స్'తో పోలుస్తూనే ఉంటాను. ఎందుకంటే ఆ టీవీ సిరీస్ గొప్ప ఇళ్ళు , కొన్ని అద్భుతమైన నాటకాలు.. పోరాటాలతో రక్తి కట్టించింది. సలార్‌లో కూడా అవన్నీ ఉన్నాయి. సలార్ లో ప్రభాస్ శత్రు ఇంటికి చెందిన వ్యక్తి అని చివరిగా వెల్లడించడం ఆశ్చర్యకరంగా ఉంది. నేను సలార్2 చూడాలనుకోవడానికి ఇది ఒక ప్రధాన కారణం. అవును.. ఇది ప్రభాస్ సినిమా అని నేను కొంచెం పక్షపాతంతో ఉన్నాను. పార్ట్ 2లో 'సలార్' ప్రపంచం ఎలా తెరకెక్కుతుందనే ఉత్సుకతను నాగ్ అశ్విన్ పోలిక మరింత పెంచింది. మహేష్ ఫారెస్ట్ అడ్వెంచర్ తో రాజమౌళి, సలార్ 2తో ప్రశాంత్ నీల్, కల్కి 2898ఏడి సీక్వెల్‌తో నాగ్ అశ్విన్ మరోసారి 1000 కోట్ల క్లబ్ సినిమాలను అందించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్- సుకుమార్ కాంబినేషన్ లోని పుష్ప 2 పైనా ఇదే తీరుగా భారీ అంచనాలున్నాయి.

# కల్కి 2898ఏడీ.. అక్కడ మరో రికార్డ్ బ్లాస్ట్



2024లో ఇండియన్ బాక్సాఫీస్ నుంచి వచ్చిన బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీగా కల్కి 2898ఏడీ నిలిచింది. వరల్డ్ వైడ్ గా ఇప్పటికే 1000ం కోట్ల కలెక్షన్స్ ఇప్పటికే కల్కి క్రాస్ చేసింది. బాహుబలి 2 తర్వాత సౌత్ నుంచి వచ్చి అత్యధిక కలెక్షన్స్ ని అందుకున్న సినిమాగా కల్కి 2898ఏడీ నిలిచింది. డార్లింగ్ ప్రభాస్, బిగ్ బి అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకునే లాంటి స్టార్ యాక్టర్స్ కల్కి 2898ఏడీ మూవీ సక్సెస్ లో భాగం అయ్యారు. ప్రతి ఒక్కరు వారి పాత్రకి పూర్తిస్థాయిలో న్యాయం చేసి నాగ్ అశ్విన్ చెప్పాలనుకున్న కథని బలంగా జనాల్లోకి వెళ్ళడానికి ఉపయోగపడ్డారు. విజువల్ స్పెక్టక్యులస్ గా ఈ చిత్రాన్ని నాగ్ అశ్విన్ ప్రేక్షకులకి అందించారు. అలాగే సరికొత్త ప్రపంచాన్ని కల్కి మూవీలో ఆవిష్కరించి అందరిని మెస్మరైజ్ చేశారు. ఈ కారణంగానే కల్కి సినిమాకి అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే డీసెంట్ కలెక్షన్స్ తో కల్కి మూవీ థియేటర్స్ లో కొనసాగుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా నార్త్ అమెరికాలో నాన్ బాహుబలి 2 రికార్డ్స్ ని బ్రేక్ చేసింది. బాహుబలి 2 నార్త్ లో 20ం మిలియన్ డాలర్స్ ని కలెక్ట్ చేసింది. కల్కి 2898ఏడీ మూవీ నార్త్ అమెరికాలో ఇప్పటి వరకు 18ం మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ ని అందుకుందంట. పఠాన్, జవాన్ మూవీ రికార్డులని కూడా కల్కి చిత్రం ఓవర్సీస్ మార్కెట్ లో బ్రేక్ చేసిందని అర్ధమవుతోంది. నార్త్ అమెరికాలో కలెక్షన్స్ వైడ్ గా టాప్ 1, 2 చిత్రాలు రెండు కూడా డార్లింగ్ ప్రభాస్ వే కావడం విశేషం. ఇదే జోరు కొనసాగితే వరల్డ్ వైడ్ గా జవాన్ మూవీ కలెక్షన్స్ ని కల్కి 2898ఏడీ బ్రేక్ చేస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఏ భాషలలో ఇప్పుడు ఈ కల్కి తర్వాత రిలీజ్ అయిన సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోలేదు. దీంతో మూడు వారాలు అద్భుతమైన రన్ తో భారీ వసూళ్లని కల్కి చిత్రం సొంతం చేసుకుంది.

# అతడితో జాన్వీకపూర్ మరోసారి రొమాన్స్!

బాలీవుడ్ లో మరోసారి డెబ్యూ జోడీ జత కడుతోందా? ఆ బాధ్యత కూడా తొలి సినిమా నిర్మాణ సంస్థే తీసుకుందా? అంటే అవుననే తెలుస్తోంది. ఇసాన్ కట్టర్-జాన్వీకపూర్ హీరో, హీరోయిన్లగా %-%ధడక్%-% తో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. జీ స్టూడియోస్ తో కలిసి ధర్మ ప్రొడక్షన్స్ పై కరణ్ జోహార్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శశాంక్ ఖైతాన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇద్దరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకొచ్చింది. %-%మరాఠీ సినిమా %-%సైరత్%-% కి రీమేక్ రూపంగా తెరకెక్కిన సినిమా ఎమోషనల్ గా బాలీవుడ్ కి బాగా కనెక్ట్ అయింది.



ఈ సినిమా తర్వాత ఇద్దరు బాలీవుడ్ లో బిజీ అయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇదే జోడీతో మరో సినిమాకి రంగం సిద్దమవుతోంది. ఈసారి కూడా ఈ చిత్రాన్ని నిర్మించేందుకు కరణ్ జోహార్ ముందుకొచ్చారు. నీరజ్ గైవాన్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే స్టోరీ వినిపించి ఇషాన్-జాన్వీ కపూర్ ని మెప్పించినట్లు తెలుస్తోంది. కథ నచ్చడంతో వెంటనే ఒకే చేసారుట. ఎమోషన్ చుట్టూ సాగే అద్భుతమైన స్టోరీ అని అంటున్నారు. అక్టోబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలు కానుంది. భోపాల్ లో మొదటి షెడ్యూల్ ప్రారంభం అవుతుందని సమాచారం. మొత్తానికి జాన్వీ-ఇషాన్ కట్టర్ మరోసారి జోడీగా నటించడం ఇంట్రెస్టింగ్. ఇక ధడక్%-% షూటింగ్ సమయంలో ఇద్దరు ప్రేమలో పడ్డారని ప్రచారం సాగింది.


**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com